సాక్షి
యాదాద్రి భువనగిరి

గురువారం ৷ 6 ৷ జూన్ ৷ 2024





క్లుప్తంగా

మున్సిపాలిటీలో బీజేపీకే మొగ్గు

భువనగిరిటౌన్ : లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి మున్సిపాలిటీ ప్రజలు బీజేపీకే మొగ్గు చూపారు. పట్టణంలోని 49 పోలింగ్‌బూత్ నుంచి 99వ పోలింగ్ బూత్ వరకు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోకి వస్తాయి. ఈ పోలింగ్ బూత్‌ల పరిధిలో కాంగ్రెస్‌కు 13099, బీజేపీకి 15744, బీఆర్‌ఎస్‌కి 3969 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌పై బీజేపీ 2645 మెజార్టీ సాధించింది.

మోత్కూర్‌లో సత్తా చాటిన హస్తం

మోత్కూరు : లోక్‌సభ ఎన్నికల్లో మోత్కూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటింది. మండల పరిధిలో 31 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డికి 10866 ఓట్లు రాగా బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు 3837 ఓట్లు, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు 4044 ఓట్లు వచ్చాయి. మున్సిపాల్టి పరిధిలో కాంగ్రెస్‌కు 6171, బీజేపీకి 2383, బీఆర్‌ఎస్‌కు 1 870 ఓట్లు వచ్చాయి. మొత్తంగా మండలం, ము న్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ హవా కొనసాగింది.

ఆత్మకూర్(ఎం)లో కాంగ్రెస్‌దే పైచేయి

ఆత్మకూరు(ఎం): మండలంలో కాంగ్రెస్‌దే పైచేయి సాధించింది. మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 10382ఓట్లు, బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌కు 5709ఓట్లు, బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంకు 5605ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ 4673 మెజార్టీ సాధించింది. ఎమ్మెల్యే ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ 4950 మెజార్టీ సాధించింది.

కాంగ్రెస్ వైపే రామన్నపేట ప్రజలు

రామన్నపేట : లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపే రామన్నపేట మండల ప్రజలు ఉన్నారు. మండలంలో మొత్తం 24గ్రామాలు ఉండగా 22 గ్రామాల్లో కాంగ్రెస్‌కే మెజార్టీ ఓట్లు దక్కాయి. సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ స్వగ్రామం మునిపంపులలో ఆ పార్టీకి అత్యధిక ఓట్లు రాగా , కొమ్మాయిగూడెం గ్రామంలో బీజేపీకి మెజార్టీ ఓట్లు వచ్చాయి. సాధించింది. మండలంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 15,499ఓట్లు , బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌కు 10,184ఓట్లు, బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంకు 3912 ఓట్లు, సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌కు 3552ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ 5,315ఓట్ల మెజార్టీ సాధించింది.

వంగూరి కృష్ణకు నివాళి



కృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతాజీ యువజన సంఘం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు వంగూరి కృష్ణ సేవలు చిరస్మరణీయమని ఆ సంఘం ప్రధానకార్యదర్శి గునిగంటి రమేష్ అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని వంగూరి కృష్ణ సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొడిగె లింగం, మక్తాల వెంకటేశ్‌గౌడ్, తడక గౌరీశంకర్, కోశాధికారి డబ్బీకార్ సాహేశ్, సీనియర్ సభ్యులు బోడ సత్యనారాయణ, కర్నాటి అరవింద్, పోతగల్ల దానయ్య, వేముల పాండు, హరిశంకర్, నాగరాజు, రామనర్సింహా, సుధాకర్, తండ రమేశ్, వంగూరి రాంజు, కట్కూరి పాండు, గునిగంటి వెంకటేశ్, వంగూరి పాండు, కీర్తి సంజీవ, డబ్బీకార్ నాగేశ్, సుభాష్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

చౌటుప్పల్ : టీడీపీ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా నిర్వహించనున్న సమావేశాలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం పట్టణ కేంద్రంలో టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ బడుగు లక్ష్మయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు, పాశం రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి,సుంకరి జంగయ్య, తడక కోటేశ్వర్, పోలోజు గోవిందచారి, ముత్యాల పాపిరెడ్డి, సిలువేరు రాజు, గుర్రం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మారుతున్న పాఠశాలల రూపురేఖలు

- ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులకు రూ.1.35 కోట్ల నిధులు మంజూరు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చురుగ్గా సాగుతున్న పనులు
- మౌలిక వసతుల కల్పనతో పాఠశాలలకు కొత్త శోభ



రామన్నపేట : ఇస్కిళ్ల ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కుళాయిలు



రామన్నపేట : కక్కిరేణిలో ప్రభుత్వ పాఠశాలలో ఆధునీకరించిన టాయిలెట్లు

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుంది. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన వసతి సౌకర్యాలు సమకూర్చాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇందులో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతు పనుల కోసం రూ. 1.35కోట్ల నిధులను మంజూరు చేసింది. మంజూరు చేసిన నిధులను విడుతల వారీగా విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం అన్ని పాఠశాలలకు 25 శాతం నిధులను విడుదల చేసి పాఠశాలల కమిటీల ఖాతాలో జమ చేశారు. ఈ నిధులతో పాఠశాలల్లో మౌలిక వసతులైన తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి వాటికి మొదటి ప్రాధాన్యం ఇచ్చి పనులు కొనసాగిస్తున్నారు. ఈ పనులు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు చురుగ్గా సాగుతున్నాయి.

80శాతం పనులు పూర్తి..

మండల వ్యాప్తంగా 22 ప్రాథమిక, 8 ప్రాథమికోన్నత, 12 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రతీయేటా ప్రధానోపాధ్యాయులు ఇచ్చే డైస్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని 35 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, మరమ్మతుల కోసం రూ 1.35కోట్ల రూపాయలను మంజూరు చేసింది. 25శాతం నిధులను ఇప్పటికే అమ్మ ఆదర్శకమిటీల ఖాతాలో జమ చేశారు. ఈ నిధులతో పాఠశాలలో మౌలిక వసతులు, మరమ్మతు పనులు చేపట్టారు. గోడలలోపల పైపులు ఉండేవిధంగా కొత్తవైరింగ్ బోర్డులతో కూడిన ఎలక్ట్రీషన్ పనులు, తాగునీటి వసతి, తరగతిగదులు, కిచెన్‌షెడ్లకు మైనర్ మరమ్మతులు, టాయిలెట్ల రిపేర్ వంటి పనులు చేస్తున్నారు. ప్రతీరోజు మండల, జిల్లా స్థాయి అధికారులు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ పనుల్లో వేగం పెంచుతున్నా రు. మండలంలో ఇప్పటికే 80శాతం పనులు పూర్తికాగా మిగిలిన 20శాతం పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా రు. మౌలిక వసతుల కల్పనతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు కొత్త శోభ సంతరించుకోనుంది.

సకాలంలో పనులు పూర్తి చేయిస్తాం

"మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. పనుల్లో నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. పాఠశాలల పునః ప్రారంభమయ్యే నాటికి మిగతా పనులు పూర్తి చేయిస్తాం.

– వై.వెంకటేశ్వర్లు, పనుల పర్యవేక్షణ అధికారి

చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన నాయకులు

భువనగిరి రూరల్ : ఎంపీగా గెలిచిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని బుధవారం టీపీసీసీ జిల్లా కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుగ్గ మైసయ్య, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చుక్క స్వామి, పులిగిల్ల యేసోబు పలువురు నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు: భువనగిరి ఎంపీగా గెలుపొందిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మండలానికి చెందిన పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఓటింగ్ తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, నాయకులు బయ్యని రాజు, జంగ నా గయ్య, మెంట నగేష్, పట్టూరి అంజయ్య, ఉ య్యాల అంజయ్య, ఆలకుంట్ల శ్రీను పలువురు నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : చామల కిరణ్‌కుమార్ రెడ్డిని కలిసిన నాయకులు

రైతులకు సకాలంలో విత్తనాలు అందజేయాలి

యాదగిరిగుట్ట (ఆలేరురూరల్) : రైతులకు సకాలంలో విత్తనాలను అందజేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆలేరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలను అందించడంతో పాటు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఐకేపీ సెంటర్ల వద్ద రైతులు అమ్ముకున్న ధాన్యం రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, రైతు సంఘం నాయకులు ఆంజనేయులు, గ్రామశాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, మహిళా సమైఖ్య నాయకురాలు మాటూరి జానమ్మ, దుబ్బాక కిష్టయ్య, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003–04 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిద్దిరాంరెడ్డి, పరుశురాం, మహేందర్, శ్రీను, నరేందర్, మహేశ్వరి, స్వప్న, రేణుక, మహేశ్వరి, ఉపాధ్యాయులు సోమిరెడ్డి, నాగార్జున, వెంకన్న, శర్మ పంతులు, లింగస్వామి, సంధ్య, సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అఖండ మహామృత్యుంజయ యజ్ఞం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసోమనాథ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీఅఖండ మహామృత్యుంజయ యజ్ఞం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సందగళ్ల విజయసతీష్, బొడిగె అరుణబాలకృష్ణ, శ్రీసోమనాథక్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు బడుగు నర్సింహ్మా, మండలోజు సుభాష్‌చారి, నర్సింహ, గట్టు ప్రభాకర్, ఈశ్వరయ్య, కృష్ణమూర్తి, రవీందర్, గణేష్, సులోచన, యమున, అమృతమ్మ, లలిత పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, భక్తులు

'డబుల్' ఇళ్లలో మౌలిక వసతులు కల్పించాలని ధర్నా



ఆలేరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీవాసులు బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నామన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇళ్లల్లో నామమాత్రంగా కట్టి ఇచ్చారని వాపోయారు. డ్రెయినేజీ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి



న్యాయశాస్త్ర పుస్తకాలను పంపిణీ చేస్తున్న తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ జనార్దన్

చౌటుప్పల్ : న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్ అన్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. న్యాయ చట్టాలకు సంబంధించిన పుస్తకాలను న్యాయవాదులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వం ఆర్థిక సహకారం ఇస్తానని ఇచ్చిన హామీ అమలు కోసం పోరాడతామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, రాపోలు వేణు, జెల్ల రమేష్, ఎరమేష్, స్వాతి, వెంకటాచలపతి, భిక్షపతి, నర్సింహ రెడ్డి, శ్రీకాంత్, జంగయ్య, శ్రీశైలం, రాఘవేంద్ర, ఖయ్యూం, జ్యోతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

భువనగిరి రూరల్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని డీఆర్‌డీఓ ఎంఏ కృష్ణన్ అన్నారు. బుధవారం మండలంలోని హన్మాపురం గ్రామంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రాజమని, ఫీల్డ్ అసిస్టెంట్ సునంద తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : హన్మపురంలో మొక్కలు నాటుతున్న డీఆర్‌డీఓ ఎంఏ కృష్ణన్



భువనగిరి క్రైమ్ : కోర్టు ఆవరణలో మొక్క నాటి నీరు పోస్తున్న జడ్జి జయరాజు

న్యాయ సేవా అధికార సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

భువనగిరి క్రైమ్ : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ రేపటి తరానికి ప్రకతి వనరులను అందజేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మాదవి లత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, కుక్కదూగ కృష్ణ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో..

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి టి.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వెల్లంకిపురుషోత్తంరెడ్డి, యాదగిరిస్వామి, సురేష్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

యాదగిరిగుట్ట రూరల్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి అన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సైదాపురం, మాసాయిపేట గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మనమంతా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఓ నారాయణ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : దివీస్ పరిశ్రమలో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

రామన్నపేట : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని సామాజిక కార్యకర్త వేముల సైదులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కక్కిరేణిలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల మనుగడ కోసం విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్, గణేష్, అంకిరెడ్డి మత్స్యగిరి, కన్నెబోయిన శివకుమార్, చింతల రంజిత్, చిల్ల గణేష్, బెక్కంటి హరీష్, మాంద్ర లివేందర్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

అడ్డగూడూరు : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీరప్ప ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ రవీందర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య , ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అస్టిస్టెంట్‌లు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమలో..

చౌటుప్పల్ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ పరిశ్రమలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకోవడం అనే అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు పి.శ్రీనివాస్, జి.బాలకిషోర్, డివి.రాఘువేంద్రరావు, ఉద్యోగులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం(తుర్కపల్లి) : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని డీఆర్‌డీఓ కృష్ణన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం తుర్కపల్లి మండలంలోని మోడికొండోని గుట్ట ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ నర్సయ్య, ఈసీ యశోద, టీఏ భాస్కర్ నాయక్, పంచాయితీ కార్యదర్శి జ్యోతి,పలువురు ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : గ్రంథాలయ ఆవరణలో మొక్క నాటుతున్న మధుసూదన్‌రెడ్డి



యాద గిరిగుట్ట రూరల్: సైదాపురంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ నవీన్‌కుమార్



అడ్డగూడూరు : అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ శంకరయ్య

ఘనంగా శివపార్వతుల మాస కల్యాణం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

మునుగోడు: మాస శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శివరామక్షేత్రాలయంలో బుధవారం ఆలయ పూజారి కొండోజు నవీన్‌చారి ఆధ్వర్యంలో శివపార్వతుల మాస కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు భక్తులు కల్యాణానికి హాజరై దేవతలకు వడి బియ్యం పోశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి నర్సింహగౌడ్, పెరమాండ్ల ప్రమోద్‌కుమార్, శ్రీరామోజు శ్రీనివాస్, సింగం గిరిధర్, నర్సింహ, మహేష్, శ్రీకాంత్ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వెంకట్ రెడ్డికి సన్మానం

రామన్నపేట : రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బుధవారం పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి సన్మానించారు. అనంతరం మండలంలో నెలకొన్న సమస్యలను మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పున్న రమేష్, మేడి రవిచంద్ర, పిట్ట వెంకట్‌రెడ్డి, నల్ల వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఈదురుగాలుల బీభత్సం

రామన్నపేట : మండలంలోని జనంపల్లిలో మంగళవారం రాత్రి ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. దీంతో గ్రామంలోని పలువురి ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. చెట్లు విరిగిపడడం పడ్డాయి. విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బుధవారం ఎంపీటీసీ సుధీర్ బాబు బాధిత కుటుంబాలను ప రామ ర్శించారు. ఇళ్లు ధ్వంసమైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవా లని కోరారు.



జనంపల్లిలో ఎగిరిపోయిన ఇంటి పైకప్పు



జనంపల్లిలో కూలిన విద్యుత్ స్తంభం, విరిగిన చెట్టు కొమ్మలు

యూనిఫామ్‌లు అందజేత



యూనిఫామ్‌లు అందజేస్తున్న డీఆర్‌డీఓ కృష్ణన్

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేయనున్న యూనిఫామ్‌లను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కృష్ణన్ బుధవారం మండల కేంద్రంలో విద్యాశాఖ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రభుత్వ పాఠశాలల నోడల్ అధికారి రోజరాణి ఏపీఎం రమణ, సీఆర్‌పీలు ఎలబోయిన శ్రీహరి, కొండోజు విశ్వరూపం, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప మాలధారుల సమావేశం

భువనగిరి రూరల్ : మండలంలోని వడాయిగూడెం సురేంద్రపురి సమీపంలో గల వాసవీ అన్నదాన సత్రం, వృద్ధాశ్రమంలో గురువారం అయ్యప్పస్వాముల సమ్మేళనం నిర్వహించనున్నట్లు గురుస్వామి పెండం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్పమాలధారణ వేసే ప్రతిఒక్కరూ హాజరు కావాలన్నారు.